బియ్యం, పిండి మిల్లు యజమానులకు
డెమెరీ వాడుకదారు అందరికి
"అలిరాక్స్" సింతెటిక్ డెమెరీ
"అలిరాక్సు" సరియైన డెమెరీ
"అలిరాక్సు" సప్లయి డిపార్టుమెంటువారిచేతను, ఇండియన్ రైల్వేలచేతను, వైమానికశాఖచేతను ఆమోదింపబడి కొనబడుచున్నది. తయారుచేయువారు:
THE SHEVROY BAUXITE PRODUCTS CO., Ltd., Yercaud P. O.
ఇతర వివరములకు:—
M/s. GORDON WOODROFFE & CO., (Madras) Ltd.,
Post Box No 42 : : MADRAS.

Reg. No. 1118.
ఆంధ్రపత్రిక
విడిపత్రిక ఒకఅణా.
300124
Founder : K. NAGESWARA ROW
Vol. 31. THE ANDHRA PATRIKA MADRAS, MONDAY, 11-12 1944 No. 206

అనుభవహోమోపతివైద్యచింతామణి
ఇందు రోగనిదానము, వస్తుగుణదీపిక, చికిత్సావిధానము, ఇంజెక్షన్ వైద్యవిధానము, అనుభవ చికిత్సలు తేటతెలుగులో వ్రాయబడినవి. ఈ గ్రంథము దగ్గరయున్న ప్రతి వారును వైద్యము చేసుకొనవచ్చును. నిరపాయకరమగు ఔషధములు. స్వల్పధరలు. రు 0-1-3 మందుతో 100 మంది రోగులకు ఔషధమియ్యవచ్చును. ఇయ్యది హోమోపతివైద్యశాలవారి పాఠ్యగ్రంథము. దీని వెల రు. 4/- కొలదిప్రతులుమాత్ర మేగలవు.
N. B. శాసితముగా పెరుగుటచే యుద్ధానంతరమువరకు తిరిగి ముద్రించబడవు.
హోమోపతి మెడికల్ హాల్, కింగ్ కోఠీ రోడ్ పోస్టు, విశాఖపట్నం జిల్లా

దేశంలోని విభేదాలు సమన్వయించవచ్చు

సర్ తేజబహదూర్ సప్రూగారి హితబోధ

అలహాబాదు, డిసెంబరు 9: సర్ తేజబహదూర్ సప్రూగారు అలహాబాదులోని ప్రాగ్రెసివ్ క్లబ్బు సమావేశంలో ఉపన్యసిస్తూ యిలా చెప్పారు:

ఇతరుల అభిప్రాయాలను శిరసావహించి తల లొగ్గవలెనని నేను చెప్పడంలేదు కాని పరస్పరసమాధానమనేది ఉండాలి మీరు మీ స్వాతంత్ర్యము మీ భావస్వాతంత్ర్యం కలిగిఉండవలసినదే. దేశంలో ప్రస్తుతం చాలా అభిప్రాయభేదాలు ఉన్నాయి. కాని యీ భిన్న తత్వాలు సమన్వయించుటకు అసాధ్యమైన విధానమేమి? ఏపార్టీవారైనాసరే తమ పార్టీయొక్క స్థిరసిద్ధాంతములను వదులుకోనక్కర లేకుండానే మరొకపార్టీతో కలిసి వ్యవహరింపవచ్చును.

హిందువులు మహమ్మదీయులు పరస్పరసమాధానానికి రాకపోతే, ఉభయులు ఇష్టము ఉన్నప్పటికీ లేకపోయినప్పటికీ బ్రిటిషువారికి లొంగిపోవాలి. బ్రిటిషువారు తమ అధికారం చలాయించడానికి, చాలా పెద్ద అధికారాలన్నీ తమ చేతులలోనే ఉంచుకుంటారు. ఈ సభలో పెద్దపెద్ద విద్వాంసులు ప్రొఫెసర్లు ఉన్నారు. మీరందరూ మన దేశ సమస్యలు పరిష్కరించుటకు శ్రద్ధవహించాలి మీఅభిప్రాయాలను నిర్భయంగా చెల్లడించడంవల్లనే మీరు దేశానికి సేవచేసినవారవుతారు

గత 8 సం॥ నుండియు వేర్వేరుపార్టీలు తమకుతోచిన తంత్రోపాయాలతో తమకోరికలను సాధించవలెనని ప్రయత్నించాయి. అందరికంటె బ్రిటిషువారే ఎక్కువ తంత్రోపాయం వహించారు.

ఇతరదేశములనుంచి మనము రాజకీయ [illegible] తెచ్చుకొనడం కలుపుకొని [illegible] కార్యాలు జరిపిస్తూ ఉంటారు. కాని, అటువంటి కానియందు నాకు నమ్మకం లేదు. అయితే పాఖండంలోని అన్ని రాష్ట్రాలున్నూ ఒక్క రాజ్యాంగ తత్వంలోకి రావాలని గత 25 సం॥ల నుండియు ప్రయత్నాలు చేస్తున్నారు అన్నితత్వాలను ఒక్కవమోనాలోనికి దింపి ఒక్కటే అన్నట్లు పోయరాలేదని ప్రయత్నాలు జరుగుతున్నాయి. అపద్ధతిని నేను ఆమోదింపను. పాశ్చాత్యభావాలనే మనము అనుకరించి అరువుతెచ్చుకోకూడదు. మన దేశములోని మన నిజపరిస్థితులను బాగా బోధపరచుకొని మన దేశపరిస్థితులకు ఏది యుక్తమైన పద్ధతిగా ఉంటుందో దానిని మనమే స్వతంత్రంగా నిర్ణయించుకోవాలి. మనకు ఎటువంటి స్వరాజ్యం ఎటువంటి స్వపరిపాలనకావలెనో మనమే నిర్ధారణ చెయ్యాలి.

"మీరు సంపూర్ణస్వాతంత్ర్యవాదులా? అభినివేశ ప్రతిపత్తివాదులా?" అని ఒకరు నన్ను అడిగారు ఈపదప్రయోగాలన్నీ నాకు బోధపడజాలవు నాను. మన దేశానికి స్వపరిపాలన కావాలి. అట్టి స్వపరిపాలనావిధానమునకు మీరు ఏవిధంగా నామకరణం చేసినా సరే. ఆపద ప్రయోగాలతో నాకు నిమిత్త లేదు

మన కిప్పుడున్న రాజకీయాధికారం చాలు అన్ని వ్యవహారశాఖలలోను అధికారం మనదైయుండాలి.

భారతదేశ మీద ఇంగ్లాండు దేశ సార్వభౌమాధిత్యం వహించడం అసంభవం. ఆ ఊహన్నీ మంచుకరిగినట్లుగా కరిగిపోతున్నాయి. బ్రిటిషుసామ్రాజ్యంలోని వివిధరాజ్యాలతో సమానభాగస్వామ్యం భారతదేశానికి కావాలి

ఏకో ఒక్క తెగవారికి పరిపాలనాధికారం ఒప్పజెప్పడం నేను అంగీకరింపను. ఇరుల జీవిత స్వాతంత్ర్యానికిన్ని, ఇతరుల బ్రతుకు తెరువుకున్నూ భంగంకలుగకుండా ప్రతిపౌరుడూ స్వతంత్రంగా జీవించగల్గునట్లు గొప్పవైనా తక్కువ వైనా సమాన స్వాతంత్ర్యము కలిగిఉండాలి.

మీరందరును మీలో మీకు ఉన్న విభేదములను సమన్వయించుకొని కొనవలసిన రాజ్యాంగ విధానపెట్టెలో నిర్ణయింపవలెనని కోరుచున్నాను. విద్వాంసులైనవారు, ఏదో ఒక అభిప్రాయధోరణికి కట్టుబడకుండా స్వతంత్ర బుద్ధితో భావిదేశస్వాతంత్ర్యమునూర్చి ఆలోచించి తమ నిర్ణయములను నిర్భయంగా వెల్లడింపవలసిన కాలమాసన్నమైనది.

జనరల్ ఫ్రాంకో రాజీనామా

పారిస్‌నుండి పరస్పర విరుద్ధవార్తలు

ప్యారిస్, డిసెంబరు 9: స్పెయిను రిపబ్లికన్ మాజీమంత్రి సినార్ మిగ్యూల్ మారాగారు యీ దినం రాయిటరుతో యిలా చెప్పారు:

జనరలు ఫ్రాంకో రాజీనామా నిచ్చాడని నాకు యింకనుమారు అందిన సమాచారాన్ని ధృవపరస్తూ యీవాళ మాడ్రిడ్ నుంచి వార్తలు నాకవచ్చాయి. ఈవార్త స్పెయినులో నిషేధింపబడెను, కాని స్పెయిను ప్రజలందానిని ఆజీగ్సు రేడియో ద్వారా విని ఉద్రేకపరవశులైనారు. ఇపుడక్కడ ప్రశాంతంగా ఉంది.

సినార్ మారాగారు ఒకక్షణం సావకాశంలో స్పెయిను పరిహద్దుకు వెళ్లనిద్దంగానున్నారు. అక్కడనుంచి వారి స్నేహితులతో టెలిఫోను మూలాన మాట్లాడి ఆలోచించుటకు వీలుకావచ్చునని తలుస్తున్నారు.

ఇదేకల జనరలు ఫ్రాంకో మంత్రివర్గం నుంచి నలుగురు మంత్రులు రాజీనామా నిచ్చాక ఒక మిలిటరీ ప్రభుత్వాన్ని స్థాపించుటానికి ఫ్రాంకో యత్నించాడనియు, కాని సేనానులు ఆతనిని బలపరుప నిరాకరించడంవల్ల ఫ్రాంకోరాజీనామా నిచ్చినట్లు సినార్ మారాగారు అంటున్నారు.

ఫ్రాంకోరాజీనామా నిజంకాదు

జనరలు ఫ్రాంకో రాజీనామా నిచ్చెనమవార్త పద్ధ అబద్ధమని ప్యారిస్‌లోని స్పెయిను రాయబారి సినార్ సాంగ్రోనిస్సగారు ఒక రాయిటరు విలేఖరితో యీవాళ చెప్పారు.

ఫ్రాంకోతన నియంత పదవికి రాజీనామాను నిన్న సాయం 4 గంటలకు ఫాలాంగిస్టుపార్టీకి అందజేశాడను అసలు వార్త లిబరేషన్ అనే ప్యారిస్ వార్తాపత్రికలో మాడ్రిడ్‌నుంచి అందినవార్తగా [redacted]

మాడ్రిడ్ వార్త ధృవపడలేదు

ప్యారిస్‌లోని స్పెయిను రాయబార వర్గానికి మాడ్రిడ్‌నుంచి వార్తలు సదా అందుచునేయున్నాయి. కాని నిన్నరాత్రి వచ్చిన తంతివార్తలు కూడా విపరీతసమాచారం ఏదీ యుండలేదు

జనరలు ఫ్రాంకో రాజీనామా యిచ్చినట్లు ప్యారిస్‌లో ప్రకటింపబడ్డ వార్తలు నిజమౌనని మాడ్రిడ్ యందలి ఉన్నతరాజకీయవర్గాలు అధికారరీత్యా తెలిపినవని మాడ్రిడ్‌నుంచి వార్తఅందింది. రాయిటర్.

[స్పెయిన్‌పై దండెత్తుటకూ, ఫ్రాంకోను తొలగించి రిపబ్లికన్ ప్రభుత్వ స్థాపనలో మిత్రమండలికి తోడ్పడేందుకుగాను 10,000 గొరిల్లా సైన్యాలు తయారుగా వున్నాయనీ పిలుపు రావడంతరువాయి ఈసైన్యం మాడ్రిడ్ పై దండెత్తు ననీ 9 వ తేది ఆంధ్ర పత్రికలో ప్రకటింపబడింది.]

అహమ్మదాబాదు మిల్లులకు నష్టం

రూ. 18½ కోట్లు:

సన్నమూలు వస్త్రాల కంట్రోలు:

ఢిల్లీ, డిసెంబరు 9: ఈ దేశంలో అమ్మకమవుచున్న సన్నమూలుబట్టల సరకులో నూటికి రవంతు మాత్రం యీ దేశములో తయారవుతోంది. ఈ దేశంలో యీ సన్నమూలుబట్టలపరకకు గవర్నమెంటు కంట్రోలు ఇంతవరకూ లేదు అదువల్ల చాలాసరకు వర్తకులవద్ద చాటుగా నిల్వలో ఉంది దానిని చాలా హెచ్చువెలకు అమ్మి రహస్యవ్యాపారము చేస్తున్నారు. కాని, యీ సన్నమూలు వస్త్రాలకు ఇండియాగవర్నమెంటువారు కంట్రోలు ఉత్తరువులు జారీచేయబోతున్నారు. అందుకు ఆర్డినెన్సు తయారవుతుంది. ఏ వర్తకునివద్ద యీ సన్నమూలు సరకు ఎంత ఉండవలెనో పరిమితి నిర్ణయిస్తారు. అదువల్ల వర్తకులు రహస్యంగా సరకు ఉంచుకొనుటకు వీలులేదు. ఈ పద్ధతి ఇండియా గవర్నమెంటు అవలంబిస్తే ఒక్క అహమ్మదాబాదు మిల్లులకు మాత్రమే మాపానికి రూ 18½ కోట్లు కమీషను నష్టం కల్గుతుందిట

జపాన్‌లో భూకంపం నష్టం

న్యూయార్క్, డిసెంబరు 8:— భూకంపంవల్ల జపాన్‌లో చాల ఫ్యాక్టరీలు దేశంలో పారిశ్రామిక ప్రాంతాలూ నష్టపడినవని టోక్యోరేడియోలో రాత్రి ఒప్పుకున్నారు.

మిలిటరీ లారీలవల్ల ప్రాణాపాయాలు

లారీ డ్రైవర్లకు బాగా శిక్షలు విధించాలి

ఢిల్లీ, డిసెంబరు 8: మిలిటరీ లారీ డ్రయివర్లకు చాలా నిర్లక్ష్యంగా చండీగంగా లారీలను నడిపించుచుండుటవల్ల ఆ లారీలక్రింద చాలామంది మరణిస్తున్నారు. ఈ లారీ డ్రయివర్లకు తీవ్రంగా శిక్షలను విధించవలెననీన్నీ, ప్రాణాపాయంవల్ల నష్టపడినవారికి నష్టపరిహారములను ఇప్పించవలెననీన్నీ ఈ సంబంధమైన మిలిటరీ లారీల కేసులను విచారణచేసే అధికారం దుర్వ్యాపార కేసులను విచారణచేసే కోర్టులకు ఒప్పజెప్పవలసినదనియు, కలకత్తా వాణిజ్యసభ ఘనులవారు రాబోవు వారంలో జరుగనున్న తమ వార్షిక సమావేశంలో చెప్పబడున్నారు. ఆస్సోషియేటెడు వర్తకసభ ఘనులవారు యీ విషయమును గూర్చి గత 2 సం॥ల నుండి యుఇండియా గవర్నమెంటువారికి విన్నవించుకొనుచునే యున్నారు.

ఏథెన్స్‌లో దేశభక్తదళాల ప్రతిఘటన

ఎక్కువైందని బి.బి.సి. ప్రతినిధి ప్రకటన

లండను, డిసెంబరు 9: "ఏథెన్సు నగరంలో తిరుగుబాటుదారుల సంరంభం ఎక్కువైంది. నగరానికి వెలుపల వచ్చిపడుతున్న దేశభక్త దళాలసంఖ్య ఎక్కువవుతున్నది," అని బ్రిటిషు బ్రాడ్‌కాస్టింగ్ కార్పొరేషను ప్రతినిధి శనివారం సాయంత్రం పకటించాడు.

తేలికాకులపై వుండే ఫిరంగులను టాంకుల ఫిరంగులను ఉపయోగించి పీరస్ వద్ద వున్న లిమెనోటిస్ రేవును దక్షిణభాగాలనుంచి తిరుగుబాటుదారులను తరిమివేసినట్లు. కూడా ఈ ప్రతినిధి ప్రకటిస్తున్నాడు. కొన్ని కొన్ని భవనాలలో ప్రతిఘటనసైనికులువున్నారని తెలిసి విమానాలనుంచి మరీ ఫిరంగి కాల్పులుసాగించారు తూర్పు పరిసరాలలో గ్రీకుసైనికులు కొందరు జాతీయదళం జపిన ఎదురుదాడిని తరిమివేశారు. దేశభక్తులు భారీ మరఫిరంగులను, మోర్టార్లను ఉపయోగించారు.

1500 మందికి అపాయాలు

గ్రీసులోని అల్లరులతో మొత్తం 1500 మంది గాయపడడం, చనిపోవడం సంభవించినట్లు అధికార వర్గాల ప్రకటన. 2500 మంది దేశభక్తసైనికులు ఖైదీలుగా చిక్కారు. పీరాస్ వద్ద వున్న ప్రధానవంతెనలను కొన్నిటిని దేశభక్తులు ధ్వంసం చేశారు.

ఏథెన్స్‌లో ఐదోవంతు

ఏథెన్స్‌లోని రాయిటర్ ప్రత్యేకవిలేఖరి ఇలా వ్రాస్తున్నాడు.

ఏథెన్స్ ప్రాంతంలో ఐదోవంతు నుంచి దేశభక్త సైనికులను బ్రిటిషుసేనలు తరిమివేసినవి. నగర మధ్యభాగంలో ఇప్పుడు సంఘర్షణజరగడంలేదనే చెప్పవచ్చు. మొత్తమీద నగరం ఈ వారం రోజులలో ఇంత ప్రశాంతంగా ఎప్పుడూ లేదు. రాత్రిపూట మాత్రం ఏథెన్స్ తూర్పు పరిసరాలలో తుపాకికాల్పులు వినవచ్చినవి. ఈ ప్రాంతంలోనే దేశభక్తులలో చాలామంది చేరువున్నారు. ఆదనపుబలాల సహాయం రానిపక్షంలో వీరు తిరిగి ముట్టడి సాగించకపోవచ్చు ఏథెన్స్‌లో ఈరోజు జరిగిన యుద్ధంలో గ్రీక్ గోరిల్లాలు లేరు; అతివాదులే విస్తారంగా పాల్గొన్నారు. గ్రీక్ పల్లెసాలలో బ్రిటిషుసేనలపట్ల ప్రతికూలభావం ఎక్కడా కనిపించదు.

గ్రీక్ దేశభక్తదళాల సేనాని జనరల్ సిరాఫిస్ తాను ఇప్పటికీ జనరల్ స్కోబీ ఆధ్వర్యంకిందనే వున్నట్లు ప్రకటించాడు.

ఏథెన్స్‌లో దాదాపు 10 వేలమంది దేశభక్తదళాలసైనికులు వుంటారని అంచనా. ఈఉదయం 11-15 గంటలకు ఒక బ్రిటిష్ మిలిటరీ రాయబారవర్గం లామియాలోని 'ఇలాస్' కార్యాలయంలో వున్నది.

ఏథెన్స్‌లో బ్రిటిష్‌సేనలు గస్తీ తిరగడం కష్టసాధ్యంగా పరిణమించిందని జనరల్ స్కోబీ

(2-వ పేజీ చూడుడు)

ప్రతిష్టంభనా పరిష్కారం

రాజప్రతినిధికి భూలాభాయ్ సూచన చేయలేదు

లాహోరు, డిసెంబరు 9: ప్రతిష్టంభనా పరిష్కారానికి జనరల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు భూలాభాయ్ దేశాయ్‌గారు రాజప్రతినిధికి ఎలాంటి సూచనలూ చేయలేదని రూఢిగా తెలుస్తున్నదని ఏ యంపీ ప్రెస్ వార్త.

పసిఫిక్ మహాసభ

అలహాబాదు, డిసెంబరు 9: పసిఫిక్ రిలేషన్సు సభ కాన్సిలు 1945 జనవరిలో అమెరికాలో రెండువారాలపాటు జరుగుతుందని తెలుస్తోంది. నానాదేశాలనుంచి సుమారు నూరుగురు ప్రతినిధులు వస్తారు. పసిఫిక్కు దేశాలకి సంబంధించిన విషయాలన్నీ విచారిస్తారు. భారతదేశం తరపున హృదయనాథ కుంజ్రూగారు, విజయలక్ష్మిగారు, బి. శివరావుగారు, అబ్దుర్ రహ్మాన్ సిద్దికిగారు సభలో పాల్గొంటారు

కేంద్రవిద్యాసంఘం

కేంద్రవిద్యాసంఘంలో సంస్థానాల తరపున హైదరాబాదు, తిరువాంకూరు, బన్‌స్వారా, కాశ్మీర్ రాజ్యాలప్రతినిధులను సభ్యులుగా ప్రభుత్వం నియమించింది.

ఒరిస్సా కోస్తాపై శత్రువిమానదాడి

ఇండియా ప్రభుత్వప్రకటన

న్యూఢిల్లీ, డిసెంబర్ 9: డిసెంబరు 7 లేదీ రాత్రివేళ ఈశాన్య [redacted]గాన మారుమూల 2 శత్రు విమానాలు [redacted]బాంబులు వేసినవి. చేరువలో సైనికులకు [redacted]మేమీ లేదు. పశువులు కొన్ని చచ్చినవి. మనుష్యులు కొందరు గాయపడ్డారు. అని ఇండియాప్రభుత్వం వారొక ప్రకటన గావించిరి.

బ్రిటన్‌కు అమెరికా హెచ్చరిక

విముక్తదేశాల విషయమై ఖచ్చితమైన విధానం

త్వరలో నిర్ణయమవుతుందని న్యూయార్క్ వార్త

లండన్, డిసెంబరు 9: గ్రీస్ వ్యవహారాలు బ్రిటన్ అమెరికాల మధ్య తీవ్ర విభేదాలను కలిగించినాయని యునైటెడ్ ప్రెస్ రాజకీయ విలేఖరి వ్రాస్తున్నాడు. యూరపులో బ్రిటన్ అనుసరిస్తున్న విధానాన్ని విమర్శిస్తూ అమెరికా స్టేట్ డిపార్టుమెంటు నిన్న నొక ప్రకటన జారీ చేసింది. విముక్త రాజ్యాలన్నీ కూడ తమ ఇష్టం వచ్చినట్లు తమ వ్యవహారాలను సరిదిద్దుకొని తమకనుకూలమైన రాజ్యాంగవిధానాన్ని ఏర్పాటుచేసుకోవల్సిందే అనే విధానాన్ని ఆచరణలో పుచ్చడానికి అమెరికా యత్నిస్తోందని తెలుస్తోంది.

న్యూయార్క్‌నుంచి డెయిలీమెయిల్ రాజకీయవిలేఖరి ఆపత్రికకు ఇలా వ్రాస్తున్నాడు. గ్రీస్ విషయంలో "మనకెవరికు, వాళ్లిష్టం" అనే విధానాన్ని అనుసరించటంగురించి అమెరికా ఆలోచిస్తోంది.

గ్రీసు దేశీయులకు రాజకీయ వ్యవహారాల్లో సంపూర్ణస్వాతంత్ర్యాన్ని సమకూర్చుటకు ఎలాంటిధానాన్ని అనుసరించాలి అనే విషయమై అసందిగ్ధమైన నిర్ణయం ఏమీ జరగకపోవడం స్టెటినియస్ ఇంతవరకూ ఎల్లాంటివ్యతీకరణలో లేకపోయినారు. కాని కొద్దిరోజులలోనే గ్రీస్ యెడల అవలంబించదగు వైఖరి నిర్ణయం అవుతుందని అనుకుంటున్నారు.

"తదితరా అమెరికా జోక్యం బహుతక్కువగా కేవలం రాజకీయవ్యవహారాలకు సంబంధించి మాత్రమే ఉంటుంది. ప్రస్తుతం బ్రిటన్-అమెరికాల మధ్య బయల్పడిన అభిప్రాయభేదాలు అధికం కాకుండుటకు అమెరికా కొంతజాగ్రత్తతో సంచరించవచ్చును. అందుకు అమెరికన్ వర్గాలవారు ఆసక్తిగా వున్నారు. కాని బ్రిటన్ గ్రీస్‌లో వ్యవహారాలను పాడుచేసిందనీ బ్రిటిష్ చర్యలేవీ బాగుండలేదని అమెరికన్ అధికారవర్గాల్లో అభిప్రాయం ప్రబలింది.

". ఎ. యు. ప్రతిఘటనసేవలు అల్పసంఖ్యాకులను కమ్యూనిస్టుల నాయకత్వానికి లోనవడంవల్ల రాజకీయవ్యవహారాల్లో సంపూర్ణస్వాతంత్ర్యం వారికి లభించదని అంగీకరించినా, బ్రిటన్ కొంతమెతుకుపరగా, యుక్తిగాప్రవర్తించితే సైనిక ప్రయోగం అవసరం లేకుండాపోయేదని కూడా అమెరికన్లు అనుకుంటున్నారు.

నేటి అమెరికన్ పత్రికలన్నింటిలో ఈ భావమే ప్రతిఫలించింది.

"ఇటలీ గ్రీస్ బెల్జియం స్వంత వ్యవహారాల్లో బ్రిటిషు జోక్యం" అంటూ న్యూయార్క్ పోస్టు పత్రిక ఇవాళ కూడా బ్రిటన్‌ను ఆడిపోసింది.

(యు. పి)

రాయిటర్ వ్యాఖ్య

బ్రుసెల్స్‌లోని రాయిటర్ ప్రత్యేక విలేఖరి గ్రీస్, బెల్జియం దేశాల్లోని పరిస్థితులనురించి ఇలా వ్రాస్తున్నాడు: వైరోలో గ్రీస్ ప్రభుత్వం ఏర్పడి పని చేస్తూవున్న రోజుల్లో విలేఖరి డిసిస్ మార్టిన్ ఆక్కడ వున్నాడు.

"ప్రజాస్వామ్య పరిపాలనా విధానానికి తమ ప్రభుత్వాలు ప్రతికూలంగా వున్నా

2 వ పేజీ చూడుడు

కేంద్రశాసనసభ బడ్జెట్ సమావేశం

ఫిబ్రవరి 8 నప్రారంభం

న్యూఢిల్లీ, డిసెంబరు 9: కేంద్రశాసనసభ బడ్జెట్ సమావేశం రానున్న ఫిబ్రవరి 8 వ తేదీన ప్రారంభమౌతుందని 'ఇండియా గెజెట్' వల్ల తెలుస్తోంది.

శరదృతు సమావేశ కార్యక్రమాన్ని బట్టి అనధికార తీర్మానాలు ఫిబ్రవరి 9, మార్చి 2, ఏప్రిల్ 4 తేదీలలోనూ, అనధికారం బిల్లులు ఫిబ్రవరి 14, మార్చి 1, ఏప్రిల్ 5 తేదీలలోనూ చర్చకు వస్తాయని తెలుస్తుంది.

రైల్వేబడ్జెట్‌ను ఫిబ్రవరి 15 న ప్రవేశపెడతారు. దానిపై చర్చ 19 న జరుగుతుంది. 22, 23 తేదీలలో జరుగుతుంది.

అసలుబడ్జెట్‌ను ఫిబ్రవరి 28 న ప్రవేశపెడుతారు. దాంపై చర్చ మార్చి 5, 6 తేదీలలో జరుగుతుంది.

యుద్ధనివారణ

షికాగో, డిసెంబరు 9: మళ్లీ యుద్ధం రాకుండా తప్పించటానికి ఒకే ఉత్తమ మార్గం ఉంది. శాంతికావాలనే జాతులన్నీ జర్మనీగాని జపానుగాని మళ్లీకయ్యానికి కాలుదువ్వకుండా ఉండేట్టు మానవేష్టములు ఆదేశాలకి తగ్గించేయాలి. లోకరక్షణకు సేనలు నావలుకన్న ఇది చాలా, పని సిద్ధిస్తుంది అని హెరాల్డ్ ఐక్స్ చెప్పాడు.

చైనా మంత్రివర్గంలో కమ్యూనిస్ట్ ప్రతినిధి?

చుంగ్‌కింగ్ యెనాన్ మధ్య అంగీకారం

చుంగ్‌కింగ్, డిసెంబరు 6: జనరలిస్సిమో చాంగ్ కైషేక్ వైరుతినేలలో కొంతభాగాన్ని జపాన్ యుద్ధంలోకి నడుపుటవల్ల చైనాలో జాతీయ కమ్యూనిస్టు వర్గాలమధ్య అంగీకారం కుదిరింపనే భావం బాగా వ్యాపించివుంది.

ఏళ్లతబడిగా జాతీయ కమ్యూనిస్టు పక్షములమధ్య చెలరేగుచుండిన కలహాలు సమసిపోయిన్నిరోజులలో ఒడబడికకూడ కుదురగలదని తలచుచున్నారు. గత ఆరుమాసాలుగా చుంగ్‌కింగ్ (జాతీయప్రభుత్వ కేంద్రం) యెనాన్ (కమ్యూనిస్టుకేంద్రం) మధ్య జరుగుచున్న సంభాషణలు ఎలా ఫలింపతవనే విషయమై ఎటు చెప్పడానికి వీలులేకున్నా పశ్చిమ ప్రాంతంలో చుంగ్‌కింగ్ కొంతసేనను తగ్గించుటవల్ల కమ్యూనిస్టు వైఖరిలో మార్పు రావడానికి అవకాశం కలిగింది

ఇటీవల చైనామంత్రివర్గంలో మార్పులు జరుగుటవల్ల మరో ప్రధాన సంఘటన జరుగవచ్చునని తలచుచున్నారు. ఈనెల ఫా జరుగు మార్పులలో మంత్రివర్గంలో కమ్యూనిస్టు ప్రతినిధులకు కూడా స్థానం వుంటుందను కుంటున్నారు చుంగ్‌కింగ్‌కు వెళ్లిన కమ్యూనిస్టు ప్రతినిధి జనరల్ చౌ ఎన్. లే మాడుగురు వారాలస ప్రదింపుల అనంతరం యెనాన్‌కు వెళుకున్నారు

అధికాహారోత్పత్తి ఉద్యమఫలితం?

45 లక్షల టన్నుల అధికం పంట

(స్వకీయ విలేఖరి)

ఢిల్లీ, డిసెంబరు 9. అధికాహారోత్పత్తి ఉద్యమఫలితంగా దేశం మొత్తంమీద 45 లక్షల టన్నుల అధికం పంట లభిస్తుందని అంచనా వేశారు కాని, యీఅధికం పంట లభించడం లేదనిన్ని 50 వేల టన్నుల అధికం పంటమాత్రమే లభిస్తోందనిన్ని అంకెలు సవరించారు. కాని, ఆయా రాష్ట్రాల ప్రభుత్వాలు ఇన్నే పంట ఫలసాయము లెక్కలలో యీ హెచ్చుపడుటను చూపించడం లేదు

ఎందుచేత యీ హెచ్చుపడుట లెక్కలో కన్పించడం లేదో శాస్త్రీయ ప్రభుత్వాలు ఇండియా ప్రభుత్వానికి జవాబు చెప్పడం లేదు. దేశంలోని మొత్తం పంటను ఏ విధంగా పరిచి పెట్టవలెనో నిర్ణయించే అధికారులకు యీ అధికాహారోత్పత్తి ఉద్యమ వల్ల లభించిన అధిక ఫల సాయం కన్పించడంలేదు

జాతీయ విద్యామహాసభ

వర్ధా, డిసెంబరు 9: జాతీయ విద్యా మహాసభ జనవరి 11 తేదీనుంచి సేవాగ్రామంలో జరుగుతుంది. సభలో పాల్గొనగోరేవారు హిందుస్తానీ తాలీమీసంఘ సేవాగ్రామం వ్రాయవలెను.

వర్ధా, డిసెంబరు 9: లోగడ మహాత్ముడు తెలిపిన విధంగా కామర్స్ కాలేజి విద్యార్థులు ఇన్వాళ్ళ కాలేజీమానులు వదికారు.

యు-బోట్లవల్ల నష్టం తక్కువ

లండన్, డిసెంబరు 9: నవంబరులో యుబోట్లవల్ల కలిగిన ఓడలనష్టం చాలా తక్కువ. మరం చాలా యుబోట్లను ముంచాము. అయితే మేలురకపు యుబోట్లు ఏ క్షణంలోనైనా ప్రవేశించవచ్చు.

బ్రిటన్ రష్యాల మధ్య సరికిసరి సంబంధం

తన సమీపదేశాలలో రష్యా వహించే వైఖరిపై ఊహాలు

లండన్, డిసెంబర్ 9: గ్రీసులో ప్రస్తుతం జరుగుతున్న సంఘటనలు ఇప్పుడు రష్యన్ యుద్ధకార్యకలాపాలు జరుగుతున్న దేశాలలో రష్యా అవలంబిస్తున్న విధానంపై తమ ప్రభావాన్ని బాగా కనపరచవచ్చు.

ఈ విషయం సండే అబ్జర్వర్ పత్రిక ప్రత్యేకవిలేఖరి వ్రాసిన ఒక వ్యాసాన్ని బట్టి తెలుస్తోంది. ఆ వ్యాసానికి అతడు "బాల్కన్లలో వ్యవహరించడానికి రష్యన్లకు ఇప్పుడు మంచి స్వేచ్ఛ ఉంది" అన్న శీర్షికను పెట్టాడు.

ఉన్నమాట ఉన్నట్టు చప్పాలంటే 'తవుచేలో మేస్తే దూడ గట్టిన మెయ్యాడు' అన్న సామెతప్రకారం రష్యన్లుదుచుకుంటారని అనాల్సి వుంటుందని అతడు అన్యాసంలో వ్రాశాడు. గ్రీసులో బ్రిటన్ చేసుకుంటున్న జోక్యాపట్ల రష్యన్లు ఇంతవరకూ అధికారరీత్యా ఏమీ అనలేదు. రష్యన్లకు సంబంధించిన ప్రాంతాలలో ఇట్టి పరిస్థితులే సంభవించేటట్లయితే అప్పుడు ఇట్టి అవకాశాన్నే తనకు ఇచ్చేదుకు బ్రిటన్, అమెరికాలు అంగీకరించాలని రష్యా అనుకుంటూంటే.

లండన్లోని పోలిష్ ప్రభుత్వ యాజమాన్యాన ఉన్న పోలిష్‌సైన్యాన్ని రష్యన్లు నిరాయుధం చేసిన విషయమై ఆవ్యాసంలో ఇట్లావుంది. "ఇటువంటి విషయాలను రష్యాల సొంత విషయాలుగా భావించాలని రష్యన్ల అభిమతం. ఏథెన్స్ సంఘ

2-వ పేజీ చూడుడు

సాన్ఫ్రాన్, డిసెంబరు 9: యూరప్ ఇన్‌డైరెక్ట్ అనే ఫిలిమును రష్యా ప్రభుత్వం నిషేధించింది.

విఫల జర్మన్ ఎదురుదాడి

సార్‌ప్రాంతంలో శత్రుసేనల ప్రతిఘటన

లండన్, డిసెంబరు 9: సార్ నదీప్రాంతంలో జర్మన్ సేనల ప్రతిఘటన ఎక్కువైంది. జ్యాలిక్, లిన్నిగ్ ప్రాంతంలో రోర్ నది ఒడ్డున శత్రుఫిరంగికాల్పులు ఇప్పటికీ సాగుతునేవున్నవని 'సుప్రీమ్' కార్యాలయప్రకటన. దక్షిణదిశన ఔర్గ్‌సైయిన్‌కు ఆగ్నేయంగా శత్రు ఎదురుదాడులు తరిమివేయబడినవి. సార్‌లాటెర్న్ వద్ద కూడా జర్మనులు ఫిరంగి కాల్పులను విపరీతంగానే సాగిస్తున్నారు సార్ జీమండ్ సమీపంలో మిత్రసేన సార్ నదిని దాటింది. ప్లాన్స్ బర్గుకు ఈశాన్యంగా రైన్ నది సమీపంలో నూటెబర్గు ప్రాంతంలోనూ మిత్రసేనలు కొంత ముందుకు పోగలిగినవి.

సీజ్‌ఫ్రీడ్ శ్రేణిలో జనరల్ పాటన్ సేనలు ఏర్పరచుకున్న స్థావరంపై (సార్ నదికి తూర్పుగా) కొన్ని గంటలసేపు జర్మనులు ఎదురుదాడి జరిపారు. ఈ ఎదురుదాడిని మిత్రసేనలు తరిమివేసినవి. సార్ నదిపైవున్న మిగతా యూరస్థానాలను మిత్రదళాలు బలపరచుకుంటున్నవి. సీజ్‌ఫ్రీడ్ శ్రేణిలో నాల్గింట మూడు వంతులు జనరల్ పాటన్ ఫిరంగి దళాలకాల్పులకు ఆదుబాటులోకి వచ్చినవి ఈ ప్రమాణాన్నిగురించి జర్మనులు బలీయమైన టాంకు కాల్పుల దళాలను ప్రయోగిస్తున్నారు

సార్ మండలంలోపం జరుగుతున్న యుద్ధం ఉగ్రరూపం హెచ్చుతున్నది. సార్ బ్రూకెన్‌పై అమెరికన్ ఫిరంగులు బాంబులు విడ్చునన్నవి. ఈ నగరానికి వృత్తీయపైభాగం మూడున్నర మైళ్లదూరంలో వున్నది.

రైన్ నదికి-వాల్ నదికి మధ్యవున్న గ్రామసీమ అంతా జలమయమైపోతున్నదని ఫీల్డ్‌మార్షల్ మాంట్‌గోమెరీ ప్రతినిధి తెలుపుచున్నాడు. జర్మనులు మరొక అగడ్తను ధ్వంసంచేశారు.

గత 22 రోజులలో పశ్చిమరణంగంలో 1,52,000 మంది జర్మన్ సైనికులు నష్టపడ్డారు వీరిలో 74,000 మంది ఖైదీలుగా చిక్కారు.

మారబ్బరు వస్తువులు
రబ్బరు గుడ్డ
వేడినీళ్ల సంచులు
మంచుగడ్డ సంచులు...
గాలి తడగలు
గాలిచుట్టలు, కూషనులు
సర్జికల్ తొడుగులు
వగైరా.


హెమాట్రోపిక్
గ్లాబ్యూలస్
భారత్‌హెమాట్రోపిక్ ఫార్మసీ
పోస్టుబాక్సు-88. లక్నో

ఆంధ్రజిల్లాలకు ఏజంట్లు:
Dr. E. Ramagopala Rao,
సిటీ హోమియోస్టోర్సు,
గుడివాడ (కృష్ణాజిల్లా)

WANTED

"WANTED SECONDARY and higher grade teachers to work in the committe aided elementary school, Pamidi on grant basis payable monthly without managing cut. Apply to the Correspondent."

నోటీసులు

తూర్పు గోదావరి జిల్లా బోర్డు

యాజమాన్యములోనున్న ఆయుర్వేద వైద్యశాలలకు 1945-46 సంవత్సరమునకు కావలసిన ఆయుర్వేదౌషధములు సప్లయి చేయుటకు గాను రిజిస్టర్డు ఆయుర్వేద ఫార్మసీలనుండి ది 22-12-44 సం॥రం తేదీ మధ్యాహ్నం 4 గంటలలోపున జిల్లాబోర్డు ఆఫీసులో చేరులాగున సీలు వేసిన టెండర్లు పిలువబడ్డమైనది.

(ఎ) టెండరు పరకములు, కావలసిన ఔషధముల జాబితాకొరకు రెండు రూపాయిలు చెల్లించి జిల్లా బోర్డు ఆఫీసులో దరఖాస్తు చేసినయెడల యివ్వబడును. సదరు రెండు రూపాయిలు తిరిగి రిఫండు యివ్వబడదు.

(బి) టెండర్లయొక్క హెచ్చు తగ్గులు కావలసిన యాత్తు సరుకులకు మొత్తముగా చూడబడును.

(సి) 23-12-44 తేదీని మధ్యాహ్నం 12 గంటలకు ప్రశిడెంటుగారి గాని వారి యనుమతి పొందిన మరియొకరిచేగాని సదరు టెండర్లు విప్పబడును.

(డి) టెండరుతో రెండు వందల రూపాయిలు ధరావతు కట్టవలయును. మరియు టెండరు అంగీకరించినయెడల అదనముగా మూడువందల రూపాయిలు నగదు ధరావతు కట్టవలయును.

(ఇ) టెండరు అంగీకరించు అధికారము జిల్లాబోర్డు వారిది. కారణములు చెప్పకయే టెండరు లేదా టెండర్లుగాని నిరాకరించు అధికారము జిల్లా బోర్డు వారికి అధికారము గలదు.

(యఫ్) సరియైన కారణములు చూపకయే టెండరు దారునకు తనయొక్క టెండరును ఉపసంహరించుకొనేయెడల సదరు టెండరు దారుయొక్క దర్మిలా టెండర్లన్నియు నిరాకరించబడును.

తూర్పుగోదావరి జిల్లా బోర్డు ఆఫీసు, కాకినాడ, ది 3-12-1944

(సం.) బి.వి.బి. సర్వారాయుడు, ప్రశిడెంటు, జిల్లా బోర్డు.

ఒంగోలు ఎలెక్ట్రిక్ సప్లై కంపెనీ లిమిటెడ్
ఒంగోలు.

దిగువ విషయాలను చర్చించుటకు

ఈ కంపెనీయొక్క నవమ వార్షిక సాధారణ సమావేశము 1944 సం॥ డిశెంబరు 29 వ తేదీ ఉదయం గం 9-30 లకు, ఒంగోలులో కంపెనీ రిజిస్టర్డు ఆఫీసునందు జరుగును.

1. 1944 సం॥ 31 మార్చితో అంత్యమగు సంవత్సరము తాలూకు ఆడిట్ చేయబడిన లెఖ్ఖలు చర్చించబడుట, ఆమోదింపబడుట.
2. నిరమించుచున్న డైరెక్టర్ల స్థానే డైరెక్టర్లను ఎన్నుకొనుట.
3. మరుసటి సంవత్సరమునకు ఆడిటర్లను ఎన్నుకొనుట - వారికి పారితోషికము నిర్ణయించుట.

గమనింపు:—కంపెనీ మెంబర్ల రిజిస్ట్రేషను పుస్తకములు 14-12-44 మొదలుకొని 24-12-44 తేదీ అర్ధరాత్రివరకు మూసివేయబడును.

బోర్డువారి అనుమతిన,
ఒంగోలు, 7-12-44
డి. వి. ఎస్. రావు, టి. జయరాం, మానేజింగు ఏజంట్లు, ఇంజనీర్లు.

గమనింపు:—భారతదేశ రక్షణ నిబంధనల 47-వ, క్రింద ఇండియా ప్రభుత్వము వారి కోటిస్థికేషను పరిశీలించి, డైరెక్టర్ల నియామకము, ఆడిట్ ధృవపరచిన 1944 మార్చితో అంత్యమగు లెఖ్ఖలు, ప్రకటింపబడవు.

COFFEE
RAW, ROASTED OR GROUND
Ours for Quality
PLANTERS COFFEE PROPAGANDA
GUNTUR. BRANCHES ALL OVER ANDHRA

బొంబాయికి వైస్రాయి రాక

నౌకాయానంగూర్చిప్రస్తావం

బొంబాయి, డిసెంబరు 8: గవర్నరు ఏప్రిలు 4 తేదిని మండుగండు పామగ్రితో నిండిన ఒక నావ బొంబాయి రేవులో ప్రమాదవశంగా స్ఫుటంకొని ప్రేలినందుగల బొంబాయి రేవునందును చుట్టుపక్కలను చాలా భీభత్సం జరిగినది. ఈ విషయంగా నష్టపడిన ప్రాంతమును యాత్రకు నేడు వైస్రాయి వారు బయలుదేరి బొంబాయి చేరినది. ఇంతటి వరకు మున్నూ పార్టు ఆఫీసు అధికారులున్నూ వైస్రాయి స్వయంగా సన్నిధి దర్శనమునకు సంతోషించారు. వైస్రాయి దంపతులు ఒకరోజు బొంబాయిలో ఉన్నారు.

ఇటీవల నావికాశిక్షణ మొదలుగెడి దశిక్షణ పొందుటకు వైస్రాయి సందర్శించారు. ఆ నావ యొక్క కప్తాను అగు ఆర్. ఏ. హెచ్. బాకోనెల్ గారు మాట్లాడుచు, 1927 సం॥ డిసెంబరుమాసంలో నావికా శిక్షణార్థమై యీ నౌక ఏర్పాటు చేయబడినదనియు తదాదిగా యిప్పటివరకు 79 మందికి శిక్షణ మొదలగు జరిగెననియు చెప్పారు. ఆడిటరు ప్రభుత్వ వ్యాపారశాఖా సభ్యుడు సర్ మహమ్మదు అజీజుల్ హక్ గారు కూడా యీవిషయమే అన్నారు. భారతదేశానికి ఉన్నటువంటి కోస్తా ప్రాంతం బ్రిటాన్ పెద్దది. ఇంగ్లాండుకు ఉన్న కోస్తా కంటే చాలా పెద్దది. కాని ఇంగ్లాండులో సుమారు 1200 మంది నావికా శిక్షణ పొందుతున్నారు. రాయల్ నౌకాదళం శిక్షణ పొందేవారు గాక, ప్రయివేటు వ్యాపార నౌకా సంఘములు తర్ఫీదుయత్నం చేసే నావికా ఇంజనీరు చాలామంది ఉన్నారు. అట్టి శిక్షణ కూడా రాయలు నేవీవారు పట్టబిరుదములను ఇస్తున్నారు. ఈ శిక్షితుల లెక్కలు వివరములు యుద్ధానికి పూర్వపు లెక్కలే. యుద్ధం ఆరంభమైన తర్వాత సంవత్సరానికి 2 వేలమందికి రాయలు నేవీ (ప్రభుత్వ నౌకాదళము వారు) శిక్షణ మొదలగునిచ్చారు. కాని, భారతదేశంలో సాధారణ వ్యాపారనౌకలలో పనిచేసే మిత్తమై కావలసిన నావికా ఇంజనీరులనుకూడా తగినంత మంది తర్ఫీదు చేయడంలేదు. ఈవిషయం నిన్న బొంబాయిలో జరిగిన భారతదేశ భవిష్యత్ నౌకానిర్మాణ నిర్ణయకమిటీ మీటింగులో ఒకరు నొక్కి వక్కాణించారు. అమాటవిని ప్రభుత్వవ్యాపార శాఖా సభ్యుడు తలపంకించి యీరూపొన్నాడు. వైస్రాయి మాట్లాడుతూ, భారతీయులు తమనౌకలను తామే ఇకముందు నడుపుకొనగలవారై యుండవలెనన్నారు. కాబట్టి, యీ విషయమై వ్యాపారశాఖా సభ్యుడున్నూ, బ్రిటిషు వ్యాపారనౌకా పెనీసులున్నూ కొంచెం దృష్టిపోవనీయక తప్పదు.

గ్రీస్

1 వ పేజీ తరువాయి

సంకటన తెలియజేస్తున్నది. నగరంలో కరుకుబాటుదారులు సాధారణ పౌరుల దుస్తులను ధరించి ప్రతిఘటన సాగించడమే ఇందుకు కారణం. చర్చి భవనంలో శిక్షక్తదళాలు ఒక ఫిరంగి స్థానాన్ని స్వాధీనం చేసుకున్నారు. దీన్ని బ్రిటిషు వారలు కనిపెట్టినవి. ఈ కనిపెట్టడంలో సాలామందికి అపాయం సంభవించినది. ఆంబులెన్స్ డ్రైవరను కారులో వుండగానే కాల్చి గాయపరిచారు. నగర తూర్పు పరిసరాలలో గ్రీస్ సైన్యం తిరుగుబాటుదారులను తరుమదాడిని తిరిమివేసింది. మొత్తం గ్రీకు భూభాగాలపరిస్థితి సూర్యోదయానికి లేదు"

సాలోనికా సన్నివేశం

సాలోనికాలో పనిమీద ముగిసిందనీ ప్రజాప్రయోగ పనులు మళ్లామామూలుగా నిజమగుచూ వున్నవనీ, దుకాణాలన్నింటినీ తెరచారనీ ఆదివారం ఏథెన్సువార్త.

రాజీవదంతులు

ఏథెన్స్, డిసెంబరు 9: ప్రస్తుత అంతర్యుద్ధాన్ని అంతమొందించుటకై రాజీ సంధానపుల ప్రారంభమైనవన్న వదంతులు వ్యాపిస్తున్నవి. గత వారంలో ప్రధాని పపాండ్రియోతో అనేక విఫల సంప్రదింపులు జరిగినవి. డెమాక్రిస్ ఆర్చిబిషప్ కనిన రాజీయత్నాలుకూడా విఫలమైనది.

మంత్రివర్గంలో ఇదివరలో సభ్యులుగా వున్న తీవ్రవాద పక్షంవారు సంకీర్ణ మంత్రివర్గంలోపాల్గొన్నారు. కాని రాజీపయత్నం సంప్రదింపులు ప్రారంభించడానికి ముందు ఈలాస్ సైన్యం ఏథెన్సునుంచి వెళ్లిపోవాలని పట్టు పెట్టినారు. పపాండ్రియో అనేక విధాల సంప్రదింపులు జరుపుతున్నారు. కాని రాజీపయత్నం విఫలమైనది. కమ్యూనిస్టు నాయకుడైన బాబ్ ఎన్లాయిగారు అందుకు ప్రతిక్రియగా మరికొన్ని సాధనోపాయములను సూచించుటకు వాయిదా కోరారు. ఈ సమయంలో చేయవలసినదేమనగా కొలబరణం చేయుటకు వీలు లేదు. త్వరగా సమాధానానికి రానియెడల బ్రిటిషు ఓడిపోతుంది. జపానుకు స్వదేశంలో కంటె బ్రిటిషులోనే ఎక్కువగా అధికారం స్థిరపడుతుంది. (యు. ప్రె)

తిరుపతి మురుగుకాల్వలు

తిరుపతి, డిసెంబరు 8: ఈ పట్టణంలో మురుగుకాలువలు ఇతరత్రా లేవు సందులలో మురుగుకాలువలు కట్టడానికి మునిసిపాలిటీవారు 1945-46 బడ్జెటులో అంగీకరించినారు. మునిసిపల్ సమావేశం నిన్నటిదినం జరిగింది.

క్వీచోనుంచి జపాను సేనలపరుగు

చైనా మంత్రి ప్రకటన

చుంకింగ్, డిసెంబరు 9: చైనా సేనలు జపాను సేనలను క్వీచోనుంచి వెడలగొట్టాయని చైనా యుద్ధమంత్రి చెంగ్ గారు ప్రకటించారు:

క్వీచో రాష్ట్రంలోని సైనిక పరిస్థితి తాత్కాలికంగా బాటిపోయిందని యు, అయితే జపాతదాడులను ప్రతిఘటించటానికి చైనా సేనలు సిద్ధంగానే ఉండాలని మాత్రం జనరలు చెన్ చెంగ్ గారు చెప్పారు. చీనా సైన్యాలు జపాతదర్దుబాట్లు జరుగునన్నీ మిత్రదేశాలతో చైనాదేశం సహకారంతో మెలగుచుందువనన్నీ వారు దెలిపారు.

క్వాంగ్సీ-క్వీచో మట్టడులందు జపాను సరుకు డివిజనులసైన్యం బడిలారు. రెండు డివిజనులు పరిపూర్ణగద్ద సైనికసర్వములు సాగించాయి. జపానువారు మొదట క్వింటన్ హాంకోరైల్వేను స్వాధీనపరుచుకొని చైనా ఇండోచైనాకు మధ్యగల రస్తాను పూర్తిగా వశపరుచుకోవలదెను. కాని క్వీచోలో చైనాసైన్యబలం తక్కువగా నున్నదని గ్రహించి క్వీయాంగుపట్టుకోటానికి వారు ప్రయత్నించారు. అయితే ఆనగరానికి 70 మైళ్ల దూరంలోనే చైనాసేనలు శత్రుసేనలను తరుగొట్టెను. టూపాక్‌నుంచి ఉపసంహరిస్తూ జపానుసేనలు క్వీచో క్వాంగ్సీ సరిహద్దునగల ముఖ్యమగు లిమ్మింగ్ కనుమువరకు వెళ్ళియున్నాయి.

వాంటింగ్ వైపు చైనాసేనల దాడి

చుంకింగ్, డిసెంబరు 9: చైనాసేనలు బర్మారోడుమీదుగా సరిహద్దు పట్టణమగు వాంటింగ్ వైపు దాడి సాగిస్తూ శత్రుసేనలు విశేషముగా ప్రతిఘటిస్తున్నప్పటికీపురోగమించుచున్నవి చైనాసేనలు యీ పట్టణానికి తూర్పుండి కూడా ముందుజపేస్తూ అక్కడికి 7 మైళ్లలో నున్నట్లు వార్తలు దెలుస్తున్నవి.

చైనా ప్రమాదస్థితిగూర్చి గార్డియన్ పత్రిక వ్యాఖ్య

లండన్, డిసెంబరు 9: చైనాలోగాని, ఇండియాలోని పరిస్థితులు విషమంగా నున్నప్పుడే బ్రిటను పత్రికలలో పెద్దర్షిక లతో వార్తలు ప్రకటింపబడుట ఆశ్చర్యమైయున్నదనియు, అట్టిదే యిపుడు చైనాలోని విషమ పైనికస్థితి సమాచారంలో కూడా జరుగుచున్నదనియు నైటెడ్ ప్రెస్ విలేఖరి వ్రాస్తున్నాడు ఆ విషయమై ఇంగ్లాండులోని మాంచస్టరు గార్డియన్ పత్రిక యీ క్రింది విధంగా వ్యాఖ్య చేసింది యీ విలేఖరి కలుగుచున్నాడు. చైనా పరిస్థితి జానురానూ అధ్వాన్నమగుచున్నదని వార్తలు అందుచున్నవి. ఇండో చైనాలోని జపాను సేనలు క్వాంగ్సీ రాష్ట్రంలో యుండే జపాను బలాలతో కలిసినన్నీ, క్వీయాంగు మీదికి పురోగమిస్తున్న శత్రుసేన లిదివరకే అక్కడికి 75 మైళ్ల లోపుండే టూపాక్ నుంచి స్వాధీనము నర్పించి యున్నాయి నిన్నీ యిటీవల 45 గంటలలో వార్తలు అందినవి. చైనాసైనికస్థితి చాలా క్లిష్టంగానే ఉందని అమెరికన్ దళాధిపతి జనరలు వేడిమేయర్ గారే బహిరంగంగా ఒప్పుకొనుచున్నారు. ఇపుడు చైనాప్రజలు ఏకమనస్సుతో శత్రువును ఎదిరించటానికి విశేషంగా ప్రయత్నించాలి. జనరలు ఛాంగైషేక్ గారు యుద్ధనిర్వహణ కార్యములకే తన కాలంతా వినియోగించుటచే ప్రధానిపదవికి రాజీనామా నిచ్చారు. ప్రధాని పదవిని టి. వి. సూంగ్ గారు తీసుకున్నారు చైనా సేనలను ఛాంగైషేకు యిప్పుడు మరింత బలవత్తరముగా కట్టుకిట్టి, చేయగలడో లేడో చూడవలసి ఉన్నది. ప్రభుత్వాధికారం వహించిన కుమింటాన్ పార్టీకిన్నీ, కమ్యూనిస్టుపార్టీకిన్నీ టి. వి. సూంగ్ గారు విభేదములను సమన్వయించగలడో లేదో చూడవలసి ఉంది. ఉభయ పార్టీల సంకీర్ణ మంత్రివర్గమును ఏర్పాటుచేయవలసిందని కమ్యూనిస్టుపార్టీ వారు కోరియున్నారు. కాని వారికోర్కె నిరాకరింపబడెను. కమ్యూనిస్టునాయకుడైన బాబ్ ఎన్లాయిగారు అందుకు ప్రతిక్రియగా మరికొన్ని సాధనోపాయములను సూచించుటకు వాయిదా కోరారు. ఈసమయంలో చేయవలసినదేమనగా కొలబరణం చేయుటకు వీలు లేదు. త్వరగా సమాధానానికి రానియెడల చైనా ఓడిపోతుంది. జపానుకు స్వదేశంలో కంటె చైనాలోనే ఎక్కువగా అధికారం స్థిరపడుతుంది. (యు. ప్రె)

బుడాపెస్టు వద్ద నాజీరక్షణల విధ్వంసం

హంగరీప్రభుత్వం ముఖ్యపట్టణాన్ని వదిలిపోయెను

లండన్, డిసెంబరు 9: హంగరీప్రభుత్వం ముఖ్యపట్టణాన్ని వదిలి అస్ట్రియా సరిహద్దులోని సోప్రాన్ అను చోటికి మారిందని బుడాపెస్టునుంచి అందినవార్తను జర్మను వార్తాసంఘం ప్రకటించింది.

బుడాపెస్టు యీశాన్యరక్షణల విధ్వంసం

బుడాపెస్టు యీశాన్యనుండిన జర్మను రక్షణలు ధ్వంసంచేయబడినవని యీ ప్రాంతాన ఎర్రసైన్యం 40 మైళ్లు ముందంజవేసిందని మార్షల్ స్టాలిన్ ప్రకటన వెలువడినది. పశ్చిమ హంగరీలో బలాటన్ సరస్సుకు, డాన్యూబునదికి మధ్యభాగంలో పోరాటం చురుకుగా సాగుతున్నది. జర్మనులు బలముగా నిరోధిస్తున్నట్లు రెడ్ స్టార్ పత్రిక దెలుపుతోంది.

డ్రావా, బలాటన్ సరస్సు సోవియటు బలాలు రోజుకు 20 కిలోమీటర్లు ముందుకు సాగుతున్నాయి. జర్మనులు యీప్రదేశాన వెనుకంజవేస్తున్నారు.

బుడాపెస్టు తూర్పుదిశన జర్మనులు తమ రక్షణశ్రేణిని పశ్చిమంగా కొన్నిమైళ్ల దూరానికి వెనకకు నెట్టినట్లు జర్మన్ వార్తాసంఘం ప్రకటిస్తున్నది. (రాయిటర్)

చిండ్విన్‌లో శత్రుప్రతిఘటన

క్యాండి, డిసెంబరు 9: నేటి అగ్నేయ ఆసియా యుద్ధకార్యాలయప్రకటన ఈలా దెలుపుతోంది:

చిండ్విన్ ఆవల పల్లప్రదేశంలో మూర్ఖ అఫికాడివిజను స్థిరంగా కొలువుకొన్నది కూర్పు ఒడ్డునకు సప్లయిలు సేనలు చేరకొద్దీ మిత్రస్థావరం బలపడుచున్నది. మిత్రసేనలు యిక్కడనుండి కదలేవా, యూరోడు మీదుగా వ్యేగిన్ వైపు పురోగమించకుండా చేయుటకు జపానుసేనలు పట్టుదలతో దాడులు చేయుచున్నయి. (అ ప్రె)

అమెరికా విమర్శ

1 వ పేజీ తరువాయి

యని గ్రీస్, బెల్జియంల రహస్యోద్యమాల నాయకుల ప్రకటనమూలకం. ఆయాదేశాలు నాజీల అధీనమైనవి మొదలు దేశీయులతో ప్రత్యక్షసంబంధం లేక దూరదేశాల్లో వుండిపోయినవారు అక్రమిత దేశాల్లోనేవుండి, అటువంటివారు గా కాలంగడుపుతూ ప్రజల కష్టనష్టాల్లో భాగస్వాములైయున్న దేశభక్తులకు గల అపనమ్మకాన్నే ఈసంఘర్షణలు ప్రతిఫలిస్తున్నవి. గ్రీస్‌లోనూ, బెల్జియంలోనూ మాదిరా ఈ దేశభక్తులు క్విస్లింగ్ సంఘాలతో తీవ్రంగా పోరాటం సాగించినారు. బెల్జియంలో ఫ్లెమిష్ జాతీయసంఘం, బెలూన్ గార్డ్స్‌తోనూ, గ్రీస్‌లో కడిపకుంవారితోనూ, వారితో కలసి పనిచేయు ఇతర సంఘాలతోనూ ఈ దేశభక్త దళాలు పోరాడుచున్నాయి.

"ప్రతిఘటన సైన్యమును నిరాయుధం చేయుటచేతనూ, జర్మనీ పాలిమేరలో ప్రచండయుద్ధం సాగుతూవుండడంవల్లనూ ఏథెన్స్‌లో జరిగినట్లు బెల్జియంలో కొట్లాటలూ అంతర్యుద్ధం మొలకలేదు. కాని ఇంతవరకూ ఇరువురు విద్రోహులనే కాల్చివేసి యున్నందున సుముద్రపు చాలా క్లిష్టసమస్యలు బెల్జియంలో చెలరేగగలవని తలంచవలసియుంది. గ్రీస్ సైన్యవిచ్ఛిన్నం అప్పుడే ప్రారంభమైంది. ఒక్క సంవత్సరంలో మూడు తిరుగుబాట్లు జరిగినవి. మౌంటెన్ బ్రిగేడ్‌కు చెందిన ఫాసిస్టు సైనికోద్యోగులు క్రిందపనిచేయమని వేలకొలది గ్రీక్ సైనికులు ఎదురు తిరిగినారు. ఈ ప్రతిష్టంభనం పాక్షికం కానేకాదు. దీనికి 'మౌంటెన్ బ్రిగేడ్ సైన్యం ఇటలీకి బయలుదేరినప్పుడు వేలకొలది గ్రీక్ సైనికులు పైదళాలలోనే వుండిపోయినారు

"బెల్జియంలో సైనిక విషయంలో సమస్యలు ఏర్పడడానికి ప్రతిఘటనోద్యమ నాయకులకు, తిమ్మా ఫాసిస్టు సేనానుల క్రింద పని చేయించుటకు లేమో అనే భయమే కారణం. రెండు దేశాల్లోనూ ప్రతిఘటనవాదులు కోరే దేమంటే తమకు సైన్యంలో తమ స్వంత ఉద్యోగుల తోబాటు సంపూర్ణమైన యూనిట్స్‌గా చేర్చుకోమనే."

ఈ వార్తలను రాయిటర్ విలేఖరి డెనిస్ మార్షిక్ విషయజ్ఞులనుండి, అధికార వర్గాలనుంచి సేకరించి పై వర్తమానాన్ని తయారు చేసినాడట.

చర్చిల్ ప్రకటనపై వ్యాఖ్య

లండన్, డిసెంబరు 9: ప్రధానమంత్రి పత్రికలన్నీ గ్రీసునుగురించి బ్రిటిషుప్రధాని చర్చిల్ మున్న పార్లమెంటులో చేసిన ప్రకటనపై వ్యాఖ్యానాలు చేసినవి.

రష్యనుపత్రికలు, రేడియోట్రేడ్సన్ వారూమాత్రం చర్చిల్ ప్రసంగంపంచి ఇతరత్ర పన్యాసకుల ప్రకటనలనుంచి విశృంఖలంగా భాగాలను ప్రకటించినవి (రాయిటర్)

ద. ఆ. భారతీయుల తీర్మానాలు వ్యర్థం

పాదరుసతికి జరిగిన అన్యాయం

డర్బన్, డిసెంబరు 9 దక్షిణాఫ్రికాలో భారతీయుల నివాసప్రాంతాల గ్రామ పట్టం అమలులోకి రాకపూర్వమే అనగా 1942 డిసెంబరుమాసంలో పాదరుసతి తన పేరు యిల్లు స్థలం కొనుక్కొన్నది. ఆమె భర్త యిల్లు జెయిల్లోనున్నాడు. ఆ సమయంలోనే ఆమె అయిల్లు స్థలం ఖాళీ చేసి పోవలెనన్నీ ఆప్రాంతంలో ఆమె నివసించటానికి వీల్లేదనన్నీ డర్బన్ ఆధికారులు ఆమెకు నోటీసు జారీచేశారు. ఆమెను అక్కడనుండి తొలగిపోవలసిందని జారీచేయబడిన ఉద్వాసన ఉత్తరవును అధిక్షేపిస్తూ అప్పటి భారతీయులు సభ చేశారు. ఈ సభలో నేటాలు ఇండియన్ కాంగ్రెస్ మాజీ అధ్యక్షుడైన గాడ్ ఫ్రే గారు యీలా అన్నారు. ఆంగ్లేయుల స్వయరాజ్యం అధ్యక్షమైన దుర్గంకొని భారతీయుని స్వయరాజ్యం కక్కలనవసించే కొట్టుకున్నా హీనమైనది. ఆమెభర్త జెయిలులోనే వుండగా ఆమెను యిల్లువదలమని అధికారులు ఉత్తరవుచేయడం ఎంతమాత్రం సహింపదగినది కాదు.

నేటాలు ఇండియన్ కాంగ్రెసు ప్రెసిడెంటు ఖాజీగారు ఉపన్యసిస్తూ యీలా అన్నారు. మన భారతీయులను రక్షించుటకు మనమందరం పూనుకోవాలి. మనము కష్టాలు అనుభవించటానికి సిద్ధంకావాలి. మనం తీర్మానాలు చేయడంవల్ల ప్రయోజనంలేదు. మనం ప్రతీకార చర్యలను కొన్ని జరపాలి.

బ్రూమ్‌కమిటీలో సభ్యులగు (1) ఖాజీ గారు (2) యస్. ఆర్. నాయుడుగారు రాజీనామా యిచ్చినప్పటికిన్నీ యీకమిటీ రద్దుచేయబడలేదని కమిటీ అధ్యక్షులైన వ్యా. బ్రూమ్ గారు నిన్న అన్నారు. ఈ కమిటీలో రాజీనామా యిచ్చిన సభ్యులకు బదులుగా నేటాలు ఇండియన్ కాంగ్రెసు తరపున యింకనైనా సభ్యులుగా చేరుటకు రానియెడల భారతీయులలోనే వేదజనుల తరపున యిద్దరిని నియమించడమనుకు. ఈ కమిటీ తిరిగి ఫిబ్రవరిమాసంలో సమావేశమగును. డర్బన్ నగర కౌన్సిలువారి సాక్ష్యము అవ్వడం తీసుకోబడును (రాయిటర్)

లండనులో స్వరాజ్యభవనం విందు

లండన్, డిసెంబరు 9: లండనులోని భారతీయులందరును పెద్దఎత్తు భాగంలోఉన్న ఒక చైనాహోటలునందు సమావేశమై స్వరాజ్యభవన విందు (వార్షిక సమావేశం) జరిపిరి. 250మంది భారతీయులు హాజరైనారు. సురేశవైద్యాగారు కూడా హాజరైనారు. వీరు క్రిందటి సంవత్సరం టాలంలో కవాతుకు హాజరు కాలేదు. ఫీష్మిరాచి 8 సేలలు కిడకూడా అనుభవించినారు. స్వరాజ్య భవనం అనేది భారతీయులందరు చేదుగిన సంస్థ యని సురేశవైద్యాగారు చెప్పారు. భారతదేశ స్వాతంత్ర్యంకొరకై కృషిచేయడమే యీ సంస్థయొక్క ఉద్దేశమని అన్నారు.

సభలో నానికుడు మొదలుకొని శాస్త్రవేత్తలవరకు అనేక రకాలవారు ఉపన్యసించారు.

మహాత్ముని దినచర్య

సేవాగ్రాం, డిసెంబరు 9: గాంధి మహాత్ముడు, రోజూ రెండుగంటలసేపు నూలు వడుకుతూ విశేష పద్ధతిని పత్తి ఏరుతూ ఉన్నారట. ఉర్దూ నేర్చుకుంటున్నారు. వెనకటికన్న ఆరోగ్యంగ కనపడుతున్నారు. పండిత శివశర్మగారు గాంధీగారిని పరీక్షించటానికి లాహోరునుండి వచ్చారు. ఈయన కొన్నాళ్ళక్రితం మహాత్మునికి వైద్యంచేశారు.

బ్రిటన్-రష్యా

1 వ పేజీ తరువాయి

టనలవల్ల పోలండ్ పట్ల రష్యాన్లకు వైఖరి మరింత బిగుసుచ్చు రష్యా-పోలండు వివాదం విషయమై మిత్రమండలిలోని ఇతరులతో సంప్రతించడానికికూడా వారు ఇష్టపడకపోవచ్చు.

బల్గేరియా, రుమేనియాలలో కూడా ఇదే సమయంలో కొన్ని సమస్యలు లేకుండాలేవు. ఈ రెండుదేశాలు కూడా ఎడమ కుడిపక్షాల విభేదాలతో కొట్టుమిట్టాడుతున్నాయి. రష్యా ఇంతవరకూ రెండు తెగల మిత్రమాన్ని బలపరచుచూవచ్చింది ఇక త్వరలోనే కమ్యూనిస్టు అనుకూల పక్షానికి మొగ్గినట్లు కనపడుతున్నాయి.

